RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 152 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 31-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

నడక నేర్పునమ్మ, నడత నేర్పును నాన్న
గురుతు నేర్పు మనకు గురువునెపుడు
మూడు మూర్తులోలె ముగ్గురు మనకును
భవితనిచ్చునట్టి భాగవతులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



## దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు
# అసెంబ్లీ సంతాపం

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది.

-మిగతా 2 లో



## ఏడేళ్ళ తర్వాత చైనా గడ్డపై!

- తియాన్‌జిన్ చేరుకున్న ప్రధాని మోడీ
- నేడే చైనా అధ్యక్షుడితో భేటీ
- టారిఫ్‌ల గోల వేళ అందరి చూపు వారిపైనే

తియాన్‌జిన్

ఏడేళ్ళ తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చైనా గడ్డపై శనివారం కాలు మోపారు. 2018 జూన్‌లో ఎస్‌సిఓ సదస్సు కోసమే ప్రధాని చైనాలో పర్యటించారు. ఈసారీ అదే సదస్సు కోసం ఉత్తర చైనా ఓడరేవు నగరమైన తియాన్‌జిన్ చేరుకున్నారు. టారిఫ్‌లపై అమెరికా అనుసరిస్తున్న విధానాలతో ఇటీవల కాలంలో భారత్, అమెరికా సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ చైనా పర్యటన అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) వార్షిక సదస్సుకు హాజరయ్యేందుకే మోడీ వచ్చారు.

-మిగతా 2 లో



## పంచాయతీ ఎన్నికలకు
# పచ్చజెండా

### రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేత

**రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు** | **అసెంబ్లీలో బిల్లు పెట్టనున్న సర్కారు** | **ఆ తరువాత జీవో జారీ చేసే ఛాన్స్**

- సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక

-మిగతా 2 లో



## పెన్షన్ ఇవ్వండి సర్

- మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

న్యూఢిల్లీ,

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు.ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం..

-మిగతా 2 లో



## కాళేశ్వరం, బీసీ బిల్లుపై
# నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,

అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం.

-మిగతా 2 లో

## గన్‌పార్క్ వద్ద
# బీఆర్ఎస్ నిరసన

### పీసీ ఘోష్ కాదు..పీసీసీ ఘోష్ అంటు ఎద్దేవా


- ఎరవుల కొరతపై విమర్శలు
- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా..

-మిగతా 2 లో



## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

- 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది బగు ఖాన్ హతం

న్యూఢిల్లీ,

'ఆపరేషన్ సిందూర్'తో మొదలైన ఉగ్రవాదుల ఏరివేత ఇప్పటికీ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది హతమయ్యాడు. ఉగ్రకుట్రలు పన్నడం, సరిహద్దు వెంబడి చొరబాట్లకు మూలమైన బగు ఖాన్ అలియాస్ సమందర్ చాచాను శనివారం భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. కరుడుగట్టిన ఉగ్రవాది అయిన బగుఖాన్ 1995 నుంచి పాక్ అక్రమిత కశ్మీర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాడు. భారత్‌లో విధ్వంస కాండకు వ్యూహ రచన చేయడంతో పాటు ఉగ్రమూకల్ని సరిహద్దు దాటించడంలో కీలకమైన పాత్ర పోషించిన బగు ఈసారి తప్పించుకోలేకపోయాడు.శనివారం మరొక టెర్రరిస్ట్‌తో కలిసి నౌషెరా నార్ ప్రాంతంలో బార్డర్ దాటబోయాడు బగు. వాళ్లను అడ్డుకునేందుకు భారత సైన్యం కాల్పులు జరిపింది. ఇరువర్గాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లో బగు సహ అతడితో వచ్చిన మరో ఉగ్రవాదిని సైన్యం హతమార్చింది. గురెజ్ సెక్టార్ నుంచి వందకు పైగా జరిగిన చొరబాటు

-మిగతా 2 లో

## యూరియా కొరతపై
# బీఆర్ఎస్ డ్రామాలు



- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని

-మిగతా 2 లో

## పేదల కోసం తపించిన
# మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య



కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు.

-మిగతా 2 లో




## ఆ గ్రహంపై జీవానికి ఛాన్స్..!

- కీలక గ్యాస్‌లను గుర్తించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్..!

న్యూఢిల్లీ,

ఈ బ్రహ్మాండంలో భూమి కాకుండా మరెక్కడైనా జీవం ఉందా? అని శాస్త్రవేత్తలు సంవత్సరాలుగా పరిశోధనలు జరుపుతున్నారు. ఎక్కడో ఒక చోట జీవం ఉండే ఉంటుందని భావిస్తున్నారు. ఆ జీవం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పలు గ్రహాలతో పాటు సుదూర ప్రాంతాల్లో ఉన్న నక్షత మండలాలను సైతం పరిశీలిస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు జీవం ఆనవాళ్లు మాత్రం దొరకలేదు. ఏళ్లుగా జీవం ఉందా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరకబోతున్నది. తాజాగా శాస్త్రవేత్తలకు కీలక సమాచారం దొరికింది. జేమ్స్‌వెబ్ టెలిస్కోప్ కీలక సమాచారాన్ని అందించింది. సూర్యుడికి 124 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే218బీ అనే గ్రహం వాతావరణంలో శాస్త్రవేత్తలను పరిశీలించారు.ఇక్కడ ఆసక్తికర ఫలితాలు

-మిగతా 2 లో

## దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం

(మొదటి తరువాయి)

గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

## ఏడేళ్ళ తర్వాత చైనా గడ్డపై!

(మొదటి తరువాయి)

అయితే ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరపబోయే సమావేశం మరింత ప్రాధాన్యంగా మారింది. వాషింగ్టన్ చేపట్టిన టారిఫ్ చర్యలతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలూ ప్రభావితమయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఇరువురు నేతల సమావేశంపైనే అందరి దృష్టి వుంది. ఈ చర్చల సందర్భంగా భారత్, చైనాల మధ్య ఆర్థిక సంబంధాలను ఇరువురు నేతలు సమీక్షిస్తారని భావిస్తున్నారు. తూర్పు లడఖ్ సరిహద్దు వివాదం నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నందున వాటిని తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై వారు మాట్లాడుకుంటారని భావిస్తున్నారు. షాంఘై సదస్సును పురస్కరించుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు నేతలతో మోడీ ద్వైపాక్ష చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. జపాన్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని తియాన్‌జిన్ చేరుకున్నారు. ఈ పర్యటనకు ముందు ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక సుస్థిరతను తీసుకురావడానికి భారత్, చైనాలు కలిసి కృషి చేయడం చాలా ముఖ్యమనిజపాన్‌లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ సందర్భంగా వ్యాఖ్యానించారు. భారత్, చైనాల మధ్య సుస్థిరమైన, సామరస్యమైన ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, సంక్షేమాలపై సానుకూల ప్రభావాన్ని కనబరుస్తాయని అన్నారు.

## పెన్షన్ ఇవ్వండి సర్

(మొదటి తరువాయి)

ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరాఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ధన్‌ఖడ్ వయసు 74 ఏళ్లు కావడంతో ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కింద రూ.42 వేల వరకు వస్తుంది.

## కాళేశ్వరం, బీసీ బిల్లుపై నేడు చర్చ

(మొదటి తరువాయి)

కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## ఆ గ్రహంపై జీవానికి ఛాన్స్..!

(మొదటి తరువాయి)

వెల్లడయ్యాయి. ఈ గ్రహంలో డైమెథైల్ సల్ఫైడ్ , డైసల్ఫైడ్ అనే రసాయనాలు ఉన్నట్లుగా గుర్తించారు. భూమిపై ఇవి దాదాపు పూర్తిగా జీవక్రియ ద్వారా మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని.. ముఖ్యంగా అల్గే వంటి సూక్ష్మ జీవుల ద్వారా ఉత్పత్తి అవుతుంటాయని పేర్కొంటున్నారు. ఈ గ్యాస్‌లు జీవం ఉన్నదానికి సాక్ష్యం కాదు కానీ.. బలమైన సంకేతాలుగా పరిగణించవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇది జీవం ఉందన్న భావనకు బలమైన సంకేతాలని కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ నిక్కు మధుసూదన్ పేర్కొన్నారు. ఆయన ఈ పరిశోధనకు నేతృత్వం వహించారు. ఈ గ్యాస్‌లు భూమిపై ఉన్న స్థాయికంటే వేల రెట్లు కేంద్రీకృతమై ఉన్నాయని పేర్కొన్నారు. కే2-18బీ గ్రహం భూమికన్నా 2.5రెట్లు పెద్దగా ఉండగా.. ఇది హ్యాబిటబుల్ జోన్‌లో (జలరూపం ఉండే అవకాశం ఉన్న ప్రాంతం) పరిభ్రమిస్తోందని.. అంటే అక్కడ ద్రవజల రూపంలో నీరు ఉండే అవకాశం ఉందని.. ఇది జీవం ఏర్పడటానికి అవసరమైన మౌలిక ప్రమాణాల్లో ఒకటి పేర్కొంటున్నారు. అయితే, పలువురు శాస్త్రవేత్తలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. జేమ్స్‌వెబ్ టెలిస్కోప్ సేకరించిన డేటాను మళ్లీ విశ్లేషించిన కొన్ని బృందాలు.. ఈ గ్యాస్‌ల ఉనికిపై స్పష్టత ఇంకా తక్కువగానే ఉందని అభిప్రాయపడ్డారు. ఇది ఆ దిశలో ఒక అడుగు మాత్రమేనని.. పూర్తి ఆధారంగా చెప్పలేమని ఇంపీరియల్ కాలేజ్ లండన్‌కు చెందిన డాక్టర్ డేవిడ్ క్లైమెంట్స్ పేర్కొన్నారు. జీవం ఉందని ప్రకటించడానికి శాస్త్రవేత్తలు 'ఫైవ్ సిగ్మా థ్రెషోల్డ్' అని పిలవబడే, 99.99999 శాతం విశ్వాసం సాధించాల్సి ఉంటుందని.. ఈ దశలో ఏ ఆధారాలు పూర్తిగా నిర్ధారించబడి ఉన్నాయని చెప్పలేమని పేర్కొంటున్నారు. మరో వైపు జేమ్స్‌వెబ్ టెలిస్కోప్ ఇంకా మరికొన్ని పరిశోధనలు చేపట్టనున్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పచ్చ జెండా

(మొదటి తరువాయి)

సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జిలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

(మొదటి తరువాయి)

అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు.

వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి తరువాయి)

మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరపున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరపున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ప్రయత్నాల్లో బగు ఖాన్ హస్తం ఉందని.. వీటిలో చాలావరకూ విజయవంతం అయ్యాయని భారత సరిహద్దు దళాలు పేర్కొన్నాయి.బగా ఖాన్ తొలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. అతడు హిజ్‌బుల్ కమాండర్‌గా ఉన్నప్పుడు ప్రతి ఉగ్రదాడి ప్రణాళికలో పాల్గొన్నాడు. సరహద్దు ప్రాంతాలపై పూర్తి అవగాహన కలిగిన బగా గురెజ్, సమీప ప్రాంతాల నుంచి పలువురిని లైన్ ఆఫ్ కంట్రోల్ దాటించడంలో కీలకంగా వ్యవహరించాడు. కొన్నేళ్లుగా భారత సైన్యం నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడు ఎట్టకేలకు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. అతడి చావుతో పీఓకేలోని ఉగ్రమూకలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ డ్రామాలు

(మొదటి తరువాయి)

చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

## 2025 ఆగస్టు 31, ఆదివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
భాద్రపద మాసం
శుక్లపక్షం

**తిథి**
**శుక్ల అష్టమి:** ఆగస్టు 30 ఉదయం 10:57 నుండి ఆగస్టు 31 మధ్యాహ్నం 12:26 వరకు
**శుక్ల నవమి:** ఆగస్టు 31 మధ్యాహ్నం 12:26 నుండి సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 1:58 వరకు

**నక్షత్రం**
**అనూరాధ:** ఆగస్టు 30 మధ్యాహ్నం 12:22 నుండి ఆగస్టు 31 మధ్యాహ్నం 1:59 వరకు
**జ్యేష్ఠ:** ఆగస్టు 31 మధ్యాహ్నం 1:59 నుండి సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 3:27 వరకు

**శుభ సమయాలు**
**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 4:27 - 5:13
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:55 - 12:45

**అశుభ సమయాలు**
**రాహుకాలం:** సాయంత్రం 4:30 - 6:00
**యమగండం:** మధ్యాహ్నం 12:00 - 1:30
**గులిక కాలం:** ఉదయం 3:00 - 4:30
**దుర్ముహూర్తం:** సా. 4:52 - 5:43
**వర్జ్యం:** ఉదయం 6:12-8:02

# ఈ-లైబ్రరీ తెలంగాణ - జ్ఞాన దీప్తి

**డా. ఆనందం దుర్గాప్రసాద్ అంకితభావానికి ప్రతీక**



మనిషి జీవితాన్ని మార్చేది విద్య. అది కేవలం చదువుకోవడమే కాదు, ఆలోచనల్లో, ప్రవర్తనలో, మనోభావాలలో వెలుగును నింపే శక్తి. ఈ శక్తిని అందించే పుస్తకాలు మానవ సమాజానికి శాశ్వతమైన ఆస్తి. అయితే ఈ కాలంలో పుస్తకాలపై ఆసక్తి తగ్గిపోవడం, గ్రంథాలయాల దూరం, సమయాభావం లాంటి అడ్డంకులు విద్యార్థులను వెనక్కి నెడుతున్నాయి. అలాంటి సమయంలో జ్ఞానాన్ని సులభంగా అందించే మార్గం కనుగొనడం అత్యవసరం అయ్యింది. ఈ ఖాళీని భర్తీ చేస్తూ డా. ఆనందం దుర్గాప్రసాద్ ఆవిష్కరించిన ఈ-లైబ్రరీ తెలంగాణ విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.

**డిజిటల్ విప్లవంలో జ్ఞాన వేదిక**

సూర్యాపేట జిల్లా జానలదిన్నె గ్రామానికి చెందిన డా. దుర్గాప్రసాద్ తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న పుస్తకాల కొరతను ఎప్పటికీ మరవలేదు. ఆ అనుభవమే ఆయనలో గ్రంథాలయాలపై ప్రేమను, సమాజానికి సేవ చేయాలనే తపనను పెంపొందించింది. లైబ్రేరియన్‌గా పనిచేస్తూనే ఆయన elibrarytelangana డాట్ blogspot డాట్ com అనే ఆన్‌లైన్ వేదికను ప్రారంభించారు. పోటీ పరీక్షలకు కావలసిన కరెంట్ అఫైర్స్, నోటిఫికేషన్లు, పూర్వ ప్రశ్నాపత్రాలు, స్టడీ మెటీరియల్ all ఒకే చోట లభ్యమయ్యేలా చేశారు. PDF రూపంలో డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యంతో ఇది విద్యార్థుల కోసం ఒక జ్ఞాన ఖజానాగా మారింది.

**విశ్వవ్యాప్త ఆదరణ**

ఈ వెబ్‌సైట్‌కి కేవలం తెలంగాణ మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కూడా ఆదరణ లభిస్తోంది. ఇప్పటి వరకు 153 దేశాల నుంచి పాఠకులు దీన్ని ఉపయోగించుకున్నారు. తొమ్మిది లక్షలకుపైగా పేజీ వీక్షణలు నమోదుకావడం, త్వరలోనే ఒక మిలియన్ మార్క్‌ను దాటబోవడం ఈ వేదిక ప్రాచుర్యానికి నిదర్శనం. గ్రామం నుంచి జాతీయ స్థాయి వరకూ ఎదిగిన డా. దుర్గాప్రసాద్ అంకితభావం దీనికి మూలకారణం.

**గ్రంథాలయాల శాశ్వతత**

సాంకేతిక యుగంలో పుస్తకాల విలువ తగ్గిపోతుందన్న భ్రమ కొందరిలో ఉంది. కానీ నిజానికి పుస్తకాల ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. పుస్తకమే మానవ మనసుకు బలాన్నిస్తుంది. గ్రంథాలయమే సమాజానికి జ్ఞాన ద్వారం. అయితే ఆ గ్రంథాలయాన్ని డిజిటల్ రూపంలో ప్రతి ఇంటికీ తీసుకెళ్లడం కాలపరిమితి డిమాండ్. ఈ అవసరాన్ని తీర్చడంలో ఈ-లైబ్రరీ తెలంగాణ మార్గదర్శకంగా నిలుస్తోంది.

విద్యార్థులకు, ఉద్యోగార్థులకు, పరిశోధకులకు సమానంగా ఉపయోగపడే ఈ -లైబ్రరీ తెలంగాణ కేవలం ఒక వెబ్‌సైట్ కాదు, అది జ్ఞానానికి కొత్త ఆరంభం. ఒక వ్యక్తి కృషి సమాజానికి ఎంతటి మార్పు తీసుకురాగలదో డా. ఆనందం దుర్గాప్రసాద్ తన అంకితభావంతో చాటి చూపారు. విద్యార్థులలో జ్ఞాన జ్యోతిని వెలిగించే ఈ వేదిక తెలంగాణ గర్వకారణంగా నిలుస్తోంది.

**వ్యాసకర్త**

పల్లె సతీష్
తెలుగు పరిశోధక విద్యార్థి
ఉస్మానియా విశ్వవిద్యాలయం



## డాక్టర్ ఎన్. రాములు నాయక్ అకాల మరణం దేవరకొండ ప్రజలకు తీరనిలోటు

**-రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎన్. రాములు నాయక్ అకాల మరణం దేవరకొండ ప్రజానీకానికి తీరనిలోటుగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఆయన డాక్టర్ నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.'పేద ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపిన అంకితభావం చిరస్మరణీయమైంది. పవిత్రమైన వైద్య వృత్తిని దైవంగా భావించిన మహోన్నత వ్యక్తి ఆయన. అందరితో స్నేహంగా మెలిగి, సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించారు," అని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.డాక్టర్ రాములు నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి కుమార్



**చొప్పదండి, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన గసికంటి కుమార్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించారు. ఈ మేరకు శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్, అలుగునూరులో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షుడు చక్రాల రఘు చేతుల మీదుగా, జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గసికంటి కుమార్ మాట్లాడుతూ"నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నాడు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుమ్మడి జలపతి, కోశాధికారి తాటిపెల్లి జంపన్న, ఉపాధ్యక్షులు గాజుల రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి మొలుగూరి మధు, ప్రచార కార్యదర్శి దరిపెల్లి మురళి, జమ్మికుంట మండల అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుడు పొట్టాల శివ, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరుల ఆశీర్వదించిన నూకతోటి రాజేష్

**నాగాలాపురం. ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నాగలాపురం మండలం, వడ్లకుప్పం గ్రామానికి చెందిన వైసీపీనేత కుమారుడికి శుక్రవారం నాగలాపురం టి.ఆర్.ఆర్. కళ్యాణ మండపంలో వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంవత్సరాలు గడిచినా పెన్షన్లు ఇవ్వకపోవడం అన్యాయం

**పాలడుగు నాగార్జున**



**నల్లగొండ, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో పర్యటన చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా అర్హత కలిగిన వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.గ్రామంలో సర్వే నిర్వహించిన సందర్భంగా మాట్లాడిన ఆయన, భర్త చనిపోయి ఐదేళ్లు గడిచినా మహిళలకు నేటికీ పెన్షన్ అందకపోవడం మనోవేదన కలిగించే అంశమని తెలిపారు. అర్హత ఉన్నవారికి ప్రొసీడింగ్స్ ఇచ్చి కూడా, నిధులు లేవన్న సాకుతో పెన్షన్లు ఆపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. "గ్రామాలలో అధికారులు చేతులెత్తేస్తున్నారు. బడ్జెట్ లేదన్న సాకుతో పరిపాలన అస్తవ్యస్తంగా కొనసాగుతోంది" అని నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందన రాకపోతే, రాబోయే 1వ తేదీన స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట భారీ స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, బొల్లోజు భారతమ్మ, మర్రి లక్ష్మమ్మ, పూలమ్మ, రాములమ్మ, మారెమ్మ, అలివేలు, చేకూరి మదనమ్మ తదితరులు పాల్గొన్నరు.

## గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

**-పాల్గొన్న హన్మంత్ రెడ్డి**

**నిజాంపేట్, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, "గణేశుని ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా కడియాల, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సీఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ఆమనగల్లు, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విట్టయిపల్లి గ్రామంలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ ఆవరణలో శనివారం ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీఆర్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సీఆర్పీఎస్ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంచుతూ ఆనందోత్సాహంగా జరిపారు.2009 ఆగస్టు 30న ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో కర్నె శ్రీశైలం, మ్యాతరీ బలరాం తదితర ఎస్సీ మేధావులు కలిసి సమాలోచనలు జరిపి, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అనే వేదికను స్థాపించారు. అప్పటి నుంచి కర్నె శ్రీశైలం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ, ఉద్యమాలు నిర్మించి, ఎస్సీ హక్కుల పరిరక్షణకు కృషి చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అనేక పోరాటాలు నిర్వహించారు.భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఎస్సీఆర్పీఎస్ వేదిక ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని, సామాజిక వివక్షలను, కుల వివక్ష రూపాలను ఎదుర్కొంటూ, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు ఎస్సీఆర్పీఎస్ తన శక్తి మేరకు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా కర్నె శ్రీశైలం త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీఆర్పీఎస్ కార్యదర్శి ఉప్పుల నర్సింహా, జిల్లా అధికార ప్రతినిధి వద్ది నిరంజన్, అమంగల్ కన్వీనర్ యాచారం యాదయ్య, కంబాలపల్లి దశరథం, సంగెమ్ యాదయ్య, మీసాల మల్లేష్, ఉప్పుల కృష్ణయ్య, యాచారం జంగయ్య, భరత్, విగ్నేష్ తదితర ఎస్సీఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు

**పెద్దమందడి, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలోని 1వ అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడంతో పాటు బాలింతలకు పోషకాహారాలపై అవగాహన కల్పించారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా లభించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారి అజీరా బేగం సూచించారు. రకరకాల ఆహార పదార్థాలతో గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు, బాలామృతం వంటి పదార్థాలను నిరంతరం తీసుకుంటే గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె చెప్పారు. అలాగే సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కుసులవేణి, జ్యోతి, మంగంపల్లి నారాయణమ్మ, వెంకటేశ్వరమ్మతో పాటు వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆమనగల్ కోర్టు అభివృద్ధికి నూతన దిశ





### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**ఆమనగల్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్ జూనియర్ కోర్టు ప్రాంగణం సేవా కార్యక్రమాలతో కదిలింది. ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు అభివృద్ధి పనులలో భాగంగా పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. కక్షిదారుల సౌకర్యార్థం లైన్స్ క్లబ్ సహకారంతో శుద్ధ త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా, జీవన్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్, జిరాక్స్ సౌకర్యాల ఏర్పాటుతో న్యాయసేవలకు మరింత చేరువ కల్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ హాజరై, ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం, న్యాయవాదులతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి న్యాయమూర్తి, న్యాయవాదులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమనగల్ కోర్టు అభివృద్ధికి సంబంధించి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనను కోరారు. అదనపు కోర్టు భవన నిర్మాణం, స్థల సేకరణ, కోర్టు విస్తరణ వంటి అంశాలపై చర్చ జరగగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కోర్టు అభివృద్ధికి న్యాయవాదులు చూపిన చొరవ, సమిష్టి కృషి అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# వేద పాఠశాల అభివృద్ధికి రూ.3 లక్షల సహాయం

### ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు సుంకిరెడ్డి తోడ్పాటు

**తలకొండపల్లి, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్- సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నాడు.పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించాడు.అలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి మాట్లాడుతూ "ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో వేద విద్యకు ప్రత్యేక స్థానం ఉంది. పాఠశాల అభివృద్ధికి నా వంతు



సహకారంగా మూడు లక్షల రూపాయలతో గ్రానైట్ పనులు పూర్తి చేస్తాను" అని హామీ ఇచ్చాడు.వేద పాఠశాల స్థాపకుడు వెంకటేశ్వర శర్మ తెలిపిన వివరాల ప్రకారం"నియోజకవర్గంలో అనేక దేవాలయాల పునర్నిర్మాణానికి సహకారం అందిస్తూ ధర్మ రక్షణకు కృషి చేస్తున్న సుంకిరెడ్డి మా పాఠశాలను సందర్శించి అభివృద్ధికి తోడ్పాటునిచ్చినందుకు కృతజ్ఞతలు. స్వామి ఆశీస్సులతో మరింత ఉన్నత శిఖరాలను చేరాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నాడు. గ్రామస్తుల కోరిక మేరకు రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి, ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చాడు.కార్యక్రమంలో వేద పాఠశాల స్థాపకుడు వెంకటేశ్వర శర్మతో పాటు పోచయ్య, కృష్ణయ్య, నరసింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, అశోక్, శ్రీను, సిద్ధు, వీరయ్య, శ్రీనివాస్, బాలయ్య, చంద్రయ్య, నవీన్, శివ, రాజేష్, లక్ష్మయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగాలి అభివృద్ధి జరగాలి: కేఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గంలో వినాయక పూజలు - మండపాల్లో సందడి



**కందుకూర్, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో శనివారం పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగాలని మహా గణపతిని ప్రార్థిస్తూ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పలు మండపాలను దర్శించారు."విఘ్నాలు తొలగాలి -అభివృద్ధి జరగాలి" అంటూ కేఎల్ఆర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. వరుణదేవుడు కరుణించి రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. పూజా కార్యక్రమంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మండప నిర్వాహకులు కేఎల్ఆర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ. మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి రాజు, అల్లె కుమార్, శివగంగ టెంపుల్ చైర్మన్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**చిలకలూరిపేటఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామానికి చెందిన మైనారిటీ నాయకుడు షేక్ రసూల్ బార్య అనారోగ్యానికి గురికాగా మాజీ మంత్రి విడుదల రజిని వారి నివాసానికి వెళ్లి వారిని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న 8వ వార్షికోత్సవానికి ఆహ్వానం

### వడ్డెర హక్కుల కోసం హైదరాబాద్‌లో గర్జించనున్న సమాజం



**దేవరకొండ, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** "జై వడ్డెర జై జై వడ్డెర" నినాదాలతో స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న 8వ వార్షికోత్సవం ఈ నెల 31 ఆదివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనుంది. ఈ సందర్భంగా వడ్డెర సమాజం తమ హక్కుల సాధనకు గళమెత్తనుంది. తెలంగాణలోని 33 జిల్లాల రాష్ట్ర కమిటీలు, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ఇరగ దిండ్ల కృష్ణ పిలుపునిచ్చారు. వడ్డెర సమాజానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎస్టీ జాబితాలో చేర్చాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, విద్యార్థులకు గురుకులాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, వృత్తి ప్రమాదాల్లో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కాంట్రాక్టు సొసైటీలకు జీవోలు విడుదల చేయాలని, జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి వడ్డెర కులస్తుడికి పెన్షన్ మంజూరు చేయాలని, ఉప్పల్‌లో కేటాయించిన స్థలంలో వడ్డెర భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారు.ఈ కార్యక్రమం వడ్డెర సమాజ ఐక్యతకు, హక్కుల సాధనకు వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.

# ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ,ఆగస్టు 30. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** 6వ తెలంగాణ శాసన సభ వర్షాకాలం సమావేశం సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శాసన సభ చాంబర్లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కవికి పద్యప్రశంస

### పద్య పోటీలో విజయం సాధించిన నలుమాసు విజయ ప్రసాద్



**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహించే తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, ఐఎస్బిఎన్ కవిపత్రిక ఆధ్వర్యంలో తెలుగు వెలుగు అనే అంశంపై వాట్సప్ వేదికగా పద్య/కవితా పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కరీంనగర్‌కు చెందిన కవి నలుమాసు విజయ ప్రసాద్ (తెలుగు బోధకుడు, బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల) రచించిన పద్యాలు ఎంపికయ్యాయి. ఆయనకు అభినందన జ్ఞాపికను కవిపత్రిక సంపాదకుడు ఈశ్వర్, కార్యదర్శి దమర్ సింగ్ రాజు అందజేశారు.పద్య రచనలో ప్రతిభ కనబరిచిన విజయ ప్రసాద్‌ను పాఠశాల సిబ్బంది, మిత్రులు అభినందించారు. తెలుగు భాషా పరిరక్షణకు కవిత్వం ద్వారా చేస్తున్న కృషికి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# నర్సాపూర్‌లో పౌర హక్కులపై అవగాహన

### రాజ్యాంగ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం -తహసిల్దార్



**ఎలిగేడు, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ యాకన్న మాట్లాడుతూ "రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి. సమాజంలో అందరూ సోదర భావంతో జీవించాలి" అని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, అంగన్వాడీ టీచర్, అంబేడ్కర్ సొసైటీ అధ్యక్షుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.పౌర హక్కులపై అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్థులలో చైతన్యం నింపింది.

# వరల్డ్ ఆర్చరీలో తెలంగాణ యువతి విజయంపై దత్తాత్రేయ అభినందనలు


**పెద్దపల్లి, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికితా, కెనడాలోని విన్నిపెగ్ వేదికగా జరిగిన వరల్డ్ యూత్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో అండర్ -21 మహిళల కాంపౌండ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచింది. 20 ఏళ్ల వయసులోనే అగ్రశ్రేణి క్రీడాకారిణులను మట్టికరిపించి, భారత తరపున ఈ విభాగంలో స్వర్ణం గెలుచుకున్న తొలి మహిళా ఆర్చర్‌గా చరిత్ర సృష్టించింది. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు చికితాతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. "తెలంగాణ ముద్దుబిడ్డ చికితా విజయం యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుంది. ఆమె ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణం," అని ఆయన ప్రశంసించారు.

# విఘ్నేశ్వరునికి గరకదండతో పూజలు



**ఎలిగేడు, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం విగ్నేశ్వరుని విగ్రహానికి భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గరకదండను విగ్రహ మెడలో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ జరగగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామపంచాయతీ పూర్వ వార్డ్ సభ్యులు బుర్ర రాజు -మల్లీశ్వరి దంపతులు, పలువురు భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు.

# కడ్తాల్ పోలీస్ స్టేషన్ శివారులో రోడ్డు ప్రమాదం



**కడ్తాల్,ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన ప్రసాద్, రాజేష్ కడ్తాల్ బటర్ ఫ్లయ్ సిటీలో పేంటింగ్ పనిమీద ఉదయం బైక్ పై వెళ్లారు. పనులు ముగించుకొని దెబ్బడగూడ వెళుతుండగా జాతీయ రహదారి.కడ్తాల్ పోలీస్ స్టేషన్ సమీపంలో శ్రీశైలం వెళుతున్న కారు బైక్ ను ఢీకొట్టింది.. దీంతో బైక్ పై ఉన్న రాజేష్, ప్రసాద్ గాయపడ్డారు. 108ద్వారా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్ సందర్శించి ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకున్నారు.

## పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేమరియు జిల్లా కలెక్టర్

**దేవరకొండ,ఆగష్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కొండమల్లేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జడ్డు బాలరాజు రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, ఎంపిడిఓ జడ్డు బాలరాజు రెడ్డి ని శాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికఅందజేసి,శుభాకాంక్షలు తెలపారు.ఆయన మాట్లాడుతూ ప్రజలను సక్రమంగా విధులను నిర్వర్తించడానికి వారి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి



విరమణ పొందిన బాలరాజుకుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ప్రజలకు సేవలు అందించడానికి పదవులు శాశ్వతం కాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సలహాదారులు యుగంధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ శ్రీను, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అధికారులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి హాథిరా మఠం సందర్శించిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**దేవరకొండ, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తిరుపతిలో ఉన్న హాతిరం మహారాజ్ మఠంని సందర్శించిన గిరిజన సంక్షేమ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు నాయక్ ఆయన మాట్లాడుతూ మఠానన్నికూల్చివేత నీ ఆపాలి ఆయన పేర్కొన్నారు. ఇటీవల మఠంపై జరిగిన కూల్చివేత చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మఠం చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగినది. ఇలాంటి పవిత్ర స్థలాలను కూల్చివేయడం అనేది మతభావాలను దెబ్బతీసే చర్య. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మఠంపై మరోసారి కూల్చివేతకు పాల్పడే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మతసంస్థలు, మఠాలు, ఆలయాలు సమాజానికి ఆధ్యాత్మిక బలం. వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత. మఠాన్ని కూల్చివేయడం వంటి నిర్ణయాలు సమాజంలో ఆందోళన, అసంతృప్తి కలిగిస్తాయి. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సమగ్ర నివేదిక ఇచ్చి, మఠ పరిరక్షణకు హామీ ఇవ్వాలిఅన్నారు.

## డాక్టర్ యన్ రాములు నాయక్ అకాల మరణం దేవరకొండ ప్రజానీకానికి తీరని లోటు

**జనసేన పార్టీ నాయకులు ఎస్ బి ఎస్, రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్.**



**దేవరకొండ ఆగష్టు 30. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

దేవరకొండ నియోజకవర్గంలో పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే మహోన్నత వ్యక్తి అందరితో స్నేహంగా ఉండి సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న డాక్టర్ యన్ రాములు నాయక్ శనివారం గుండె పోటుతో మరణించారు.ఆకల మరణం దేవరకొండ ప్రజానీకానికి తీరని లోటు వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలతో పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆత్మ శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ తులసి రామ్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికై నిరంతర ఉద్యమాలు


**యుఎస్ఎఫ్ఐ నగర కమిటీకి నూతన నాయకత్వం ఎన్నిక**

**కరీంనగర్, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నగర మహాసభ శివాని డిగ్రీ కళాశాలలో రెండో రోజు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా 17 మందితో కూడిన నూతన నగర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుస మనీతేజ, కార్యదర్శిగా అల్లెపు అభిలాష్, గర్ల్స్ కన్వీనర్‌గా మయూరిని ఎంపిక చేశారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుస మని, అభిలాష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం యుఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ మహాసభలో ఉపాధ్యక్షులుగా ఉమామహేశ్వర్, గణేష్, ప్రశాంత్, అక్షయబీ సహాయ కార్యదర్శులుగా హేమంత్, సంతోష్, వాణిబీ కమిటీ సభ్యులుగా అభిలాష్, నిపుణ్ కుమార్, అరుణ్, నైనేష్, ప్రీతి తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని అల్లెపు అభిలాష్ పేర్కొన్నారు.

## చిన్ననాటి మిత్రుడికి ఘన సత్కారం

**ఎన్‌వీటీకి శుభాకాంక్షలు తెలిపిన జాలే నరసింహ రెడ్డి**



**దేవరకొండ, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దేవరకొండకు చెందిన ఎన్‌వీటీని పిసిసి సభ్యుడు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహ రెడ్డి ఘనంగా సత్కరించారు. చిన్ననాటి మిత్రుడిగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన సేవాభూషణ్ / సేవారత్న అవార్డు గ్రహీత డా. నిచ్చనమెట్ల. రాజేంద్రప్రసాద్.



**పాలమూరు,ఆగష్టు 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని సేవాభూషణ్ / సేవారత్న అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్. సూచించారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవంలో భాగంగా పాలమూరులో అన్ని గ్రామాల్లో భక్తులు మండపాల నిర్మించి పూజలు చేస్తున్నారు. శనివారం ఉదయం సేవాభూషణ్ / సేవారత్న అవార్డు గ్రహీత డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ పాలమూరు లోని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద్భంగా అయాన మాట్లాడుతు. ఇంటి పెరటిలోనే నిమజ్జనం చేసుకునేలా మట్టి గణపతి, మిత్తన గణపతి ప్రతిమలను ప్రోత్సహించాల్సిన అమసురం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిసతో తయారు చేసిన విగ్రహాల్లో జిప్స మ్, గంధకం, మెగ్నీషియం వంటివి ఉంటాయని, అవి నీటిలో కలిసి, పెద్ద ఎత్తున నీటి కాలుష్యంతో ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. గణనాథుడినికి ఉదయం సాయంత్రం వేళల్లో భజన మండలి కార్యకర్తలతో వినాయక నామ స్మరణతో మార్మోగాయి. భక్తిపాటలు వినాయక అష్టోత్తరం నామావళి , వినాయక పూజ విశిష్టతను భక్తులకు వివరించారు.తెలంగాణ రాష్ట్రం సుభీక్షంగా వర్ధిల్లాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లుగా రాజేంద్రప్రాద్ తెలిపారు.

## మోదీకి క్షమాపణ చెప్పాలి

**- బీజేపీ డిమాండ్**

**-హుస్నాబాద్‌లో రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధ యత్నం**



**హుస్నాబాద్, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రధానమంత్రి మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ చేసింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాహుల్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు తోపులాట చోటుచేసుకుంది.“ఒక్క పేద తల్లి కుమారుడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, కాంగ్రెస్ నేతలు తల్లిపై దూషణలు చేయడం సిగ్గుచేటు,” అని శంకర్ బాబు మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్ధంగా మోదీని, ఆయన తల్లిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం తగదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోళ్లపెల్లి వీరాచారి, కర్ణకంటి నరేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, బొప్పి శెట్టి సాయిరాం, వడ్డెపల్లి లక్ష్మయ్య, బానోతు అనిల్ నాయక్, రైనా నాయక్, వేముల దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోటీలతోనే ప్రతిభ వెలుగులోకి

**ఎలిగేడు విద్యార్థులకు గణిత -సైన్స్ క్విజ్ పోటీలు**





**ఎలిగేడు, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

“పోటీలే విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయి” అని ఎలిగేడు మండల విద్యాధికారి నరేంద్ర చారి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ ఎలిగేడు పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి గణిత మరియు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసిన ఎంఈఓ నరేంద్ర చారి, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో ఆసక్తిగా పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు అందించిన విషయ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. సెకండరీ స్థాయిలో టీ. కీర్తన, సాయి చరణ్, ఏ. అనిరుద్, నందినిబీ ఎలిమెంటరీ స్థాయిలో టీ. అశ్విత్, ఎన్. విజ్ఞత, ఎండి. సాజియా, కె. శివరాం, ఏ. హర్షిత జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జడల సత్యనారాయణ, జి. బాలకృష్ణ, పి. సాధన తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే గుర్తింపు

**- సిడిపిఓకు ఘన సన్మానం**

**-చింతపల్లి శ్రీమతిని సన్మానించిన కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రభుత్వ రంగంలో అంకితభావంతో పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి సేవలు హృదయాల్లో నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన చింతపల్లి శ్రీమతిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో చింతపల్లి శ్రీమతి అంకితభావంతో సేవలందించారని, మహిళలతో మమేకమై శు క్రవారం సభల ద్వారా చైతన్యం నింపారని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనివార్యమని, ఆమె కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**మహేశ్వరం, ఆగష్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు బీజేపీకి షాక్ ఇస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ చేరిక కార్యక్రమాన్ని పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ స్థాయిలో సైంటిస్టులుగా మేమేముందుంటాం





జమ్మికుంట విజ్ఞాన మేళలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విభాగ్ స్థాయి విజ్ఞాన మేళ రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించబడింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల నుండి 16 పాఠశాలల విద్యార్థులు పాల్గొని సుమారు 350 మంది తమ ప్రతిభను ప్రదర్శించారు. గణిత, విజ్ఞానం, సాంస్కృతీ అంశాల్లో నిర్వహించిన ప్రయోగాలు పరిశీలకులను ఆశ్చర్యపరిచాయి. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్స్, వినూత్న ఆవిష్కరణలు జడ్జీలను మెప్పించాయి. "మేము రాష్ట్ర, జాతీయ స్థాయిలో shine అవుతాం. జమ్మికుంట మాకు స్ఫూర్తి" అంటూ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి మంతెన హేమలత విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ప్రధాన వక్త డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గణితం మన నిత్యజీవితంలో కీలకమని, చిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సైంటిస్ట్ నీలం వెంకటేశ్వర్లు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. గవర్నమెంట్ డిగ్రీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ బొడ్డు రమేష్ నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య అతిథులుగా ముక్కాల సీతారాములు, తేళ్ళ రాజమౌళి, డాక్టర్ కనివేని తిరుపతి, బొద్ద శ్రీనివాస్, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో మేచినేని దేవేందర్ రావు, ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, గుడికందుల సుదర్శన్, పొలసాని సుధాకర్ రావు తదితరులు హాజరయ్యారు.

# నకిలీ మందుల దందా పెరుగుతోంది

**-రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోంది**
**- ఏఐయుకెఎస్**




**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో నకిలీ మందులు, విత్తనాల అక్రమ వ్యాపారం యదేచ్ఛగా సాగుతుండటంపై అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్మడి వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం మందులు రైతుల చేతికి చేరుతున్నాయని, వ్యవసాయ శాఖ నిఘా సడలిపోవడంతో నకిలీ దందా పెరిగిపోతుందని అన్నారు. అర్హతలేని షాపులు మండలాలు, గ్రామాల్లోకి ప్రవేశించాయని, క్షేత్రస్థాయిలో తనిఖీలు తూ తూ మంత్రంగా సాగుతున్నాయని విమర్శించారు. పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న రైతులకు నకిలీ ఎరువుల బెడద మరింత భారంగా మారిందని తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ప్రభుత్వం వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని, గోదావరి పరివాహక ప్రాంత రైతులకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, మందులపై చర్యలు తీసుకోకపోతే సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# పంట కాలం ముగిసినా యూరియా అందలేదు

**-హుస్నాబాద్‌లో రైతుల ధర్నా**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం**



**హుస్నాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు ఎరువుల దుకాణాల ముందు బారులు తీరారు. పంట కాలం ముగిసినా 50 శాతం కూడా ఎరువులు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం, కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే దీనికి కారణమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నానో యూరియా పేరుతో రైతులను మోసం చేస్తోందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులు కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుద్దాల చంద్రయ్య, ఐలెని మల్లికార్జున్ రెడ్డి, ఎలగందుల శంకర్, మేకల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతికి ఘన నిమజ్జనం

**ప్రశాంత వాతావరణంలో జరపాలని మాజీ మేయర్ సూచన**





**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ భగత్‌నగర్‌లో మాజీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న మట్టి గణనాథుని నిమజ్జన వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, అపర్ణ సునీల్ రావులు చివరి పూజలు చేసి మానేరు డ్యాంలో నిమజ్జనం చేశారు. బ్యాండు మేళం, కోలాటాలు, నృత్యాలతో సాగిన ఊరేగింపు నగర ప్రజలను ఆకట్టుకుంది. మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజించడం శ్రేష్ఠమని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాతావరణానికి హానికరమని సునీల్ రావు తెలిపారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జనాలు ప్రశాంతంగా జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి మనోహర్, భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆదర్శ, చైతన్య, పెద్దమ్మ, మహాదేవా యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పరిగి, షాద్‌నగర్, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించిన రహదారులు, అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీ హాల్లో కలిసి ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, బి. మనోహర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లి ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వృద్ధుల హక్కులకు రక్షణ కల్పించాలి

**-ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలుపై కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు**



**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం -2007 ప్రకారం ట్రిబ్యునల్ జారీ చేస్తున్న ఉత్తర్వులు అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రెవెన్యూ, సంక్షేమ శాఖ అధికారులతో కలసి వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా, శారీరకంగా, మానసికంగా హింసిస్తూ, బలవంతంగా ఆస్తి పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారని, ట్రిబ్యునల్‌కు అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాదోపవాదాల అనంతరం ట్రిబ్యునల్ మెయింటెనెన్స్ సొమ్ము చెల్లించాలంటూ తీర్పులు ఇస్తున్నప్పటికీ, వాటిని కొన్ని నెలల పాటు మాత్రమే అమలు చేసి తరువాత నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా వృద్ధులు




అధికార కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి అధికారుల బృందాలను ఏర్పాటు చేసి, ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలు స్థితిని పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. తద్వారా చట్టం పటిష్టంగా అమలవుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ట్రిబ్యునల్ విచారణకు ప్రతి శనివారం ఆర్డీఓ ఆధ్వర్యంలో ఒక పోలీస్ అధికారిని నియమించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీ చేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్ము తల్లిదండ్రులకు అందేలా చూడాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాలపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీ గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, అడిషనల్ డీఆర్డీవో రవి కిరణ్, కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జనార్దన్ రావు, రామేశం, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం యూరియా సరఫరా చేసి రైతులను అదుకోవాలి

**- మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప...**



**యాచారం ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి అదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో అమే విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపె అయి పోతుందన్నారు. యూరియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కోన్నారు. రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, వరి తదితర వంటలను వేశారు. సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది దీనిని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరివడా యూరియాను సరఫరా చేయాలన్నారు. కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో వీర్యాన్ని పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినవస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూ రియా సరఫరా చేయడంలో. విఫలమయ్యారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.

# ప్రపంచ ఆర్చరీ విజేత చికితకు ఘన స్వాగతం

**భరోసా సంస్థ ఆధ్వర్యంలో సన్మానం**




**కరీంనగర్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కెనడాలో ఈనెల 17 నుంచి 24 వరకు జరిగిన ప్రపంచ ఆర్చరీ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ కూతురు తానిపర్తి చికిత శనివారం కరీంనగర్ చేరుకున్న సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆమెను పుష్పగుచ్ఛాలతో సత్కరించి, విజయోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా భరోసా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు మాట్లాడుతూ, "చికిత సాధించిన ప్రపంచ స్వర్ణం తెలంగాణకే కాదు, దేశానికే గర్వకారణం. అంతర్జాతీయ స్థాయిలో భారత తీరును ప్రతినిధించగలిగిన గొప్ప బిడ్డను కన్న తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. రాబోయే కాలంలో చికిత మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భరోసా సంస్థ సభ్యులు తాటిపెల్లి సతీష్ బాబు, రాజ్ కిరణ్, మల్యాల వేణుగోపాల్, చికిత తండ్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. చికితకు ఘన స్వాగతం పలికిన ఈ కార్యక్రమం కరీంనగర్ ప్రజల హృదయాలను తాకింది. తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన చికిత, ప్రపంచ వేదికపై తన ప్రతిభను చాటుతూ, రాష్ట్రానికి ఒక అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చింది. ఆమె విజయంతో రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# నల్లగొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం





**-బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత మార్కెటింగ్ శాఖ కు ఉంది**

**-రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి**

**నల్లగొండ ,ఆగస్టు 30 నీలగిరి (ఎక్స్ ప్రెస్)**

కమిషన్ రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో బత్తాయి రైతులు ,ఉద్యాన శాఖ అధికారులు,శాస్త్ర వేత్తలతో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ,సూచనలు, సలహాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లాలో నిడమనూరు మండలంలోని కొన్ని గ్రామాలలో బత్తాయి తోటలను పరిశీలించడమే కాకుండా, రైతులతో మాట్లాడడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతులు, సమస్యలు,అభిప్రాయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు. బత్తాయి రైతుల సమస్యలను , అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయి పంటను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా మార్కెట్లో మధ్య దళారీలు వ్యవస్థ, సౌకర్యాలు లేకపోవడం ,నిర్వహణ లోపం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉందని ,రైతులు మార్కెట్ కు పంటను తీసుకొచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉందని, పక్కనే ప్రైవేట్ మార్కెట్ నిర్వహించడం జరుగుతున్నదని, ప్రయివేట్ మార్కెట్ ను ప్రభుత్వ మార్కెట్ తో అనుసంధానం చేయాలని, నల్గొండలో బత్తాయి మార్కెట్ రైతులకు దగ్గరగా ఉండడమే కాకుండా, నమ్మకంగా ఉంటుందని, ఈ మార్కెట్ ను ఇలాగే కొనసాగించాలని అన్నారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి బత్తాయి ని తీసుకువెళ్లడం రవాణా ఖర్చులతో పాటు, రైతులకు ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నారు. సాంప్రదాయ పంటగా ఉన్న బత్తాయి పంటను నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కనబడకుండా పోతుందని, అందువల్ల రైతులు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతు ఉత్పత్తి సంఘాలుగా “ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏ రకంగా బత్తాయి మార్కెట్ ను కాపాడవచ్చో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని, బత్తాయి పండించే క్షేత్రాలకు వెళ్లి పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వం వీరికి సహకరించి ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు వినియోగదారునికి, ఇటు రైతులకు బాగుంటుందని సూచించారు ఈ సమావేశంలో ఆ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అధికారులు ,బత్తాయి రైతులు పాల్గొన్నారు.

# “క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

**– ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనండి”: డి.ఎస్.పి శివరామిరెడ్డి**



**నల్లగొండ ,ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నల్లగొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి గసమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కొరకు ఆటలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరామిరెడ్డి మాట్లాడుతూ:“శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా క్రీడలు యువజన శాఖ ద్వారా జరుగుతున్న పోటీలు అభినందనీయమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్, ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో అందరూ వాటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు మొదటి బహుమతి: నాగరాజు మంగత నాయక్,రెండవ బహుమతి: శ్రీను, మూడవ బహుమతి: కృష్ణ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు, ప్రభాకర శర్మ, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**-గ్రామాల మధ్య లింకు రోడ్లను వెంటనే వేయాలి**

**-నన్నూరి వెంకటరమణారెడ్డి**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



**తిప్పర్తి ,ఆగస్టు 30( నీలగిరి ఎక్స్ ప్రెస్):**

శనివారం సిపిఎం ఆధ్వర్యంలో తిప్పర్తి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పై అధ్యయన పాదయాత్ర మూడో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మండలంలో గ్రామాల మధ్య రోడ్లు గుంటల మయంగా ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతు చేసి తారు రోడ్లు గా వేయాలని ఈరోజు అధ్యయన యాత్రలో ముఖ్యంగా సర్వారం నుండి శిలార్మియగూడెం మరియు గంగాన్నాపాలెం నుండి రాజుపేట వరకు రాయినిగూడెం నుండి సర్వాయిగూడెం వరకు అద్దంకి బైపాస్ నుండి ఇమాంపేట వరకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రజలు ప్రయాణించే విధంగా లేవని వెంటనే అధికారులు స్పందించి వీటిని మరమ్మత్తు చేసి తారు రోడ్డుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామాలలో పారిశుద్ధ్యం కుంటుపడుతుందని దీనివల్ల సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని వెంటనే గ్రామాలలో పారిశుధ్యం పై చొరవ చూపెట్టాలని అన్నారు గ్రామాలలో సిసి రోడ్లు మరియు మురికి కాలువలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యయన యాత్ర పాదయాత్ర బృందం సభ్యులు తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, గండమళ్ళ రాములు, దొంగరి వెంకన్న భీమగాని గణేష్ ,అకటి లింగయ్య ,జంజిరాల సైదులు ,పోకల శశిధర్, మంత్రాల మంగమ్మ, జంజిరాల ఉమా, మాలి భార్గవి ,పేరం లింగయ్య ,లింగరాజు శ్రీకాంత్ ,శంకర్ ,శ్రీను, ఝాన్సీ ,శరత్ ,గంటకంపు చంద్రకళ, వేణు ,నవీన్, సైదులు ,బిక్షం ,నాగయ్య ,లింగయ్య తదితరులు పాల్గొన్నార.

# మట్టి గణపతికి కళాశాలలో ఘన నిమజ్జనం

**విద్యార్థుల ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు ప్రతిష్ఠించిన మట్టి గణపతిని శనివారం సాయంత్రం కళాశాల ఆవరణలోని నీటి కుంటలో ఘనంగా నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదన్మోహన్, అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు, ఉమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన బ్యాగ్‌ను బాధితురాలికి అప్పగించిన ఎస్ఐ



**కరీంనగర్, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మార్కెట్ వెంకటేశ్వర ఆలయం వద్ద దొరికిన ఓ బ్యాగ్‌ను ఎస్ఐ రాజన్న స్వాధీనం చేసుకుని, అందులో ఉన్న ఆధార్ ఆధారంగా బాధితురాలిని గుర్తించి పోలీస్ స్టేషన్‌కు రమ్మని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన ఆమెకు రూ.1980 నగదు, రోల్డ్ గోల్డ్ చైన్ సహా అన్ని వస్తువులను క్షేమంగా అప్పగించారు.పోలీసుల సత్వర స్పందన, నిజాయితీకి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు వరం

**– మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్**




**యాచారం ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):-**

పేద ప్రజలకు సీఎం సహాయనిది పథకం వరం లాంటిదని మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మాల్ టౌన్ గ్రామ శాఖ అధ్యక్షులు గిరి గాలయ్య ఆధ్వర్యంలో పందిరి నర్సింహా, గునిగంటి శివ, కందనమోని గున్నయ్య లకు మంజూరైన 1లక్ష 11 వేల రూపాయలను లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి,మాజీ సర్పంచ్ చిన్నోళ్ళ పద్మ జాంగిర్,ఉప సర్పంచ్ గెనమోని గోపాల్, కొండల్, సంకబుడ్డి జంగయ్య,గుడు గుంట్ల కృష్ణ,మారగోని దుర్గయ్య,సొప్పరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సోషల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవి కి శుభాకాంక్షలు

**తెలిపిన ఎస్ డబ్ల్యూ ఎమ్మెస్ ఏ రాష్ట్ర నాయకులు....**

**ఉప్పు సత్యనారాయణ, జీవన్, శంకర్, జనార్ధన్,**



**హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆగస్టు 31వ తేదీ ఆదివారం పదవి విరమణ చేయనున్న అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి మేడంకు శాలువా కప్పి, బొకే ఇచ్చి సత్కరిస్తున్న సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉప్పు సత్యనారాయణ, జీవన్, శంకర్, జనార్ధన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సర్వీసులో అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవి , పదవి విరమణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు తీరని లోటనీ, ఒకరకంగా చెప్పాలంటే సాంఘిక సంక్షేమ శాఖ లో ఆమె ఒక నడుస్తున్న గ్రంథాలయమని, ఉమాదేవి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# ప్రైమరీ స్కూల్ పరిశీలించిన విజిలెన్స్ కమిటీ



**వనపర్తి ఆగస్టు 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**

వనపర్తి పట్టణంలోని 5వ వార్డు ఇందిరా కాలనీ ప్రైమరీ స్కూల్‌ను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూశారు. నాణ్యమైన భోజనం అందుతోందని విద్యార్థులు తెలిపారు. టీచర్లు క్రమంగా బోధనతో పాటు స్టడీ అవర్స్ కూడా నిర్వహిస్తున్నారని వివరించారు. అయితే, స్కూల్ పక్కన కొంతమంది మత్తు పదార్థాలు సేవిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విద్యార్థులు సభ్యులకు ఫిర్యాదు చేశారు. సమస్యపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిటీ హామీ ఇచ్చింది.

# బీజేపీ నుంచి ఎవరు వెళ్లలేదు

**- కుండే కుమార్**

**-బీఆర్ఎస్ ప్రచారాన్ని ఖండించిన ఓబీసీ మోర్చా నేత**



**మహేశ్వరం, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపులినాగారం గ్రామంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలపై జరుగుతున్న ప్రచారం తప్పుడుదని, బీజేపీ పార్టీకి యూత్ అధ్యక్ష పదవులే లేవని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసమే నందిపల్లి, పడమటి తండా, పెద్దపులినాగారం గ్రామస్తులను తీసుకెళ్లి బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్టు చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు ఈ తప్పుడు ప్రచారాన్ని గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం


**-డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు**

**- కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మాదకద్రవ్యాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు.గడిచిన రెండు నెలల్లో ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో గంజాయి, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాలు పట్టుబడినట్లు అధికారులు వివరించారు. యువత మత్తుకు బానిసలుగా మారకుండా కఠిన వ్యూహంతో ముందుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పీ.డీ యాక్ట్ ప్రయోగించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్స్‌ను బలోపేతం చేయాలని, 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# గంగమ్మ ఒడికి పార్వతి తనయుడు చేరి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తన నివాసంలో మట్టి గణనాధుని ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం రోజు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసాబ్ చెరువులో కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి గణనాథుల నిమజ్జనం చేశారు. గణనాధునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు.

# రోప్ స్కిప్పింగ్ లో శ్రీ బిందు, శ్రీ సింధులకు జాతీయ అవార్డు

**బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్ళు సత్తా చాటారు.25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు,శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు.ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు. మునుముందు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, బలరాం రెడ్డి, శరత్ బాబు, బాలికల తల్లిదండ్రులు డా.జ్యోతిజైపాల్ నాయక్ లు ఉన్నారు.

# మనది ఫ్రెండ్లీ గవర్నమెంట్





**మంత్రి అడ్లూరి లక్ష్మణ్...**

**-అట్టహాసంగా అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి పదవి విరమణ ....**

**-ఉమాదేవి సేవలు మరువలేనివి... మంత్రి...**



**హైదరాబాద్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం పనిచేస్తున్నదని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ క్షితిజ ఆధ్వర్యంలో అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి పదవి విరమణ అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవి సమర్థవంతమైన అధికారి అని, పదవి విరమణ అనంతరం కూడా ఆమె సేవలు వినియోగించుకుంటామని మంత్రి అన్నారూ. 36 సంవత్సరాల పాటు సంక్షేమ శాఖలలో అధికారిగా పనిచేసి, సోషల్ వెల్ఫేర్ శాఖపై మంచి పట్టు సాధించి, సమర్థవంతమైన అధికారి ఉమాదేవి అని మంత్రి కొనియాడారు. తాను మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తనకు ఇచ్చిన శాఖలన్నీ గతంలో ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షించిన శాఖలేనని, సంక్షేమ శాఖకు న్యాయం చేయడమే తన బాధ్యతని మంత్రి అన్నారు. ఆ బాధ్యతలను తాను సరైన పద్ధతిలో నిర్వహించి ముఖ్యమంత్రి తనపై ఉంచిన ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటానని మంత్రి అన్నారు. అధికారుల సమన్వయం, సహకారం ఉంటేనే ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుందని మంత్రి అన్నారు. లక్షలాదిమంది ఎస్సీ విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో విద్యనభ్యసించి విద్యావంతులవుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని, సంక్షేమ శాఖలో ఎలాంటి అవసరాలు ఉన్న తనతో నేరుగా సంప్రదించవచ్చని, సమస్యల సాధ్యా, సాధ్యాలపై చర్చించి సమిష్టి నిర్ణయం తీసుకుందామని మంత్రి అన్నారు. అధికారులు అంటే ఎవరో కాదని ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వ పనితీరు అధికారుల మీదనే ఆధారపడి ఉండదని, అధికారులు సమర్ధవంతంగా పనిచేసినప్పుడు ముఖ్యమంత్రి మరింత ఉత్సాహంతో ముందుకు సాగే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో మిగతా కొత్త పథకాలను కూడా అమలు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇదిలా ఉండగా 36 సంవత్సరాల పాటు సుదీర్ గంగ సుదీర్ఘంగా సంక్షేమ శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి సేవలను మంత్రి కొనియాడారు. ఇటీవల తాను మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన సమీక్ష సమావేశాలలో అడిషనల్ డైరెక్టర్ సమర్ధవంతంగా వ్యవహరించారని కొనియాడారు. పదవి విరమణ తర్వాత ఉమాదేవి అనుభవాలను తాము సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం ఉపయోగించుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవికి శాలువా కప్పి, బొకే ఇచ్చి, జ్ఞాపిక అందజేసి మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ కు మంత్రి చేతుల మీదుగా ఉమాదేవికి పెన్షన్ పేపర్లను అందజేశారు. ఇలా ఉండగా అంతకుముందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అడిషనల్ డైరెక్టర్లు సి.శ్రీధర్, హనుమంతు నాయక్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రం నలుమూల నుంచి వచ్చిన డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమంని నిర్వహించిన ఉప్పల శ్రీనివాస్





**హయత్ నగర్,ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** హయత్ నగర్ లో బిఎంఎస్ కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తన సొంత నిధులతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయి తేజ , మరియు శ్రీనివాస్ యాదవ్, సతీష్, కిరణ్, శ్రీనాథ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# టీ. నర్సాపురంసొసైటీ అధ్యక్షుడి ఎన్నిక

**టీ .నర్సాపురం,ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి నర్సాపురం మండలం సొసైటీ అధ్యక్షుడిగా కొరివి రామన్నపాలెం గ్రామవాసి జోనుబోయిన సోంబాబు నియమితులయ్యారు. డైరెక్టర్లుగా టీ నర్సాపురం గ్రామ వాసులు మోదుగ రామారావు, హుజూర్ నాగమణిలను నియమిస్తూ అధికార ప్రకటన విడుదల చేశారు.

# ప్రపంచ ఆర్చరీ విజేత చికితకు స్వగ్రామంలో ఘన స్వాగతం.






**ఎలిగేడు, ఆగస్టు 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఈ నెల 17 నుండి 24 వరకు కెనడాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ టోర్నమెంట్లో స్వర్ణ పథకం సాధించి శనివారం తన స్వగ్రామమైన ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి మొట్టమొదటిసారి గా వచ్చిన చికితకు ఊరు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాపూర్ మాజీ సర్పంచ్ అర్షణపల్లి వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ తానుపర్తి వెంకటేశ్వరరావు తానిపర్తి సుధాకర్ రావు శివపల్లి రాజేశం ప్రగతి విద్యా మందిర్ వ్యవస్థాపకులు గర్రెపల్లి సురేందర్ ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తప్పుల తడక

**-యాచారం బీజేపీ మండల శాఖ ఆగ్రహం**



**యాచారం, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ప్రదర్శించిన ఓటరు జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయని బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజి అధ్యక్షుడు తాండ్ర రవీందర్‌తో కలిసి ఎంపీడీవో రాధా రాణి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.విజయ్ నాయక్ మాట్లాడుతూ, ఓట్లు ఒక వార్డులోనుంచి మరొక వార్డుకు జంప్ కావడం, ఇతర రాష్ట్రాల వ్యక్తుల ఓట్లు ఉండడం, లేని కులాల ఓట్లు నమోదవడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ తప్పులను వెంటనే సరిచేయాలని, జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోగికర్ రమేష్, నడుకుడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉమాదేవి మేడం సేవలకు చిరస్మరణం









సాంఘిక సంక్షేమం అనేది ప్రభుత్వ పథకాలకే పరిమితం కాదు. వాటి వెనుక ఉన్న మానవతా దృక్పథం, పేదల బతుకుల్లో వెలుగు నింపే ప్రయత్నం నిజమైన సంక్షేమం. అలాంటి పథకాల అమలు వెనుక మూడు దశాబ్దాలుగా ఒక దీక్షతో నిలిచిన పేరు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి. ఉమాదేవి. ఈనెలాఖరుతో ఆమె పదవీ విరమణ పొందుతున్నారు. ఆమె రిటైర్మెంట్ సాంఘిక సంక్షేమ శాఖకు తీరని లోటుగా మిగిలిపోనుంది.

**సేవలోనే సంతోషం**

ఉమాదేవి మేడం పనితీరు ఒక గ్రంథాలయంలాంటిది. ప్రతి ఫైల్‌ను లోతుగా అధ్యయనం చేసి, ప్రతీ పథకాన్ని గమ్యానికి చేర్చేలా నడిపించడం ఆమె ప్రత్యేకత. బాల%-%బాలికల వసతి గృహాల్లో ప్రభుత్వ మెనూ సజావుగా అమలు కావడమా, పేద ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలు సకాలంలో చేరడమాఅన్ని విషయాల్లోనూ ఆమె కృషి శ్రద్ధతో నిండి ఉండేది.

**పరిపాలనలో ఓర్పు**

సిబ్బంది చేసిన చిన్న పొరపాట్లను మందలించడం కాకుండా, ఓపికతో మార్గనిర్దేశనం చేసి సరిదిద్దడం ఆమె స్వభావం. సందర్శకులకూ అలాంటి సహనం చూపించి, వారి సందేహాలను తీర్చడం ఆమె బాణీ. కోర్టు కేసులు, ఫైళ్ల క్లియరెన్స్, అత్యవసర సమస్యలు అన్నింటినీ వెంటనే పరిష్కరించే తపనతో మేడం పని చేసేవారు. అవసరమైతే సెలవు దినాల్లో కూడా ఆఫీసుకి హాజరై పనులు పూర్తయ్యేలా చూసిన స్ఫూర్తిదాయకమైన అధికారిణి ఆమె.

**శ్రమకు ప్రతిరూపం**

సమీక్షా సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సులు, ఉన్నతాధికారుల ఆకస్మిక పర్యటనలుఏదీ మేడం దృష్టికి తప్పేది కాదు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు న కాలంలో అందేలా చేయడమా, జిల్లాల అధికారులకు వాహనాల మంజూరా ప్రతి అంశంలోనూ ఆమె చూపిన పట్టుదల ప్రత్యేకం. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ చట్టం రూపుదిద్దుకునే క్రమంలో మంత్రివర్గ ఉపసంఘం నుంచి సెక్రటేరియట్ వరకు, జిల్లా అధికారుల నుంచి హెడ్ ఆఫీస్ వరకు పది నెలలపాటు ఆమె చేసిన సమన్వయకృషి చిరస్మరణీయం.

**స్ఫూర్తి నిలిచే జీవన ప్రయాణం**

ఉమాదేవి మేడం చేసిన సేవలను లెక్కపెడితే పేజీలు సరిపోవు, పుస్తకాలే రాయాల్సి వస్తుంది. ఆమె పరిపాలనా నైపుణ్యం, నిస్వార్థత, సమర్పణభావం నేటి యువ అధికారులకు ఒక మార్గదర్శకం. సాంఘిక సంక్షేమ శాఖలో ఆమె వేసిన ముద్ర మరువలేనిది. తన సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని ముగించుకుంటున్న శ్రీమతి డి. ఉమాదేవి మేడంకు హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు.

వ్యాసకర్త
ఉప్పు సత్యనారాయణ
8688300704

## విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలి





- శ్రీ కన్నెమూల గణపతికి అష్టోత్తర పూజ
- కుటుంబ సమేతంగా గణనాధునికి పట్టు వస్త్రాలు సమర్పించి,అష్టోత్తర పూజ నిర్వహించిన కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**వరంగల్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్రఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు.హనుమకొండ 30వ డివిజన్ బాలసముద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్రఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు రేగళ్ల రమేష్ మంత్రోత్సరణలతో గణపతి అష్టోత్తర పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ గణపతి అష్టోత్తర పూజ చేసినవారికి విఘ్నాలు తొలగి తలపెట్టిన కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సీతారాం రెడ్డి, పొన్నాల రామ్ మోహన్,కన్వీనర్ రవీందర్ రెడ్డి, యూత్ సభ్యులు సతీష్, శ్రీరాం, కళ్యాణ్, సాయిరాం, రాకేష్, అశోక్ రెడ్డి , అరవింద్, మహిళ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఏడెల్లి అజయ్ కుమార్....



**అంబర్పేట్, ఆగస్టు 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా

ఏడెల్లి అజయ్ కుమార్ నియమితులయ్యారు. ఇది ఇలా ఉండదు ఇప్పటివరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంటరీ కమిటీ జాయింట్ సెక్రటరీగా ఉన్న అజయ్ కుమార్ పార్టీకి ఇప్పటివరకు అందించిన సేవలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. బాగ్ అంబరట్ డివిజన్, భరత్ నగర్ లో నివాసం ఉండే అజయ్ కుమార్ చిన్ననాటి నుండి రాష్ట్ర రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ లో చురుకైన స్వయంసేవగ్గా ఘూట్ నాయక్, శిక్షక్, ముఖ్య శిక్షక్, శాఖ కార్యవాహగా పనిచేశారు. బిజెపిలో కూడా అంబర్పేట్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులుగా, బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా, రెండు పర్యాయాలు బిజెపి డివిజన్ అధ్యక్షులు, బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా, బీజేపీ అంబర్పేట నియోజకవర్గ కన్వీనర్ గా, సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధిగా, సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి సంయుక్త కన్వీనర్ గా బాధ్యతలు సక్రమంగా నిర్వహించినందుకు సేవలను గుర్తించి పార్టీలో పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు, ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు గాను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్ కు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజినెస్

## యుపిఐ సేవల్లోకి బిఎస్ఎన్ఎల్..!

### దీపావళి కల్లా ఆవిష్కరించే యోచన




**న్యూఢిల్లీ**

ప్రభుత్వ టెల్కో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) కొత్తగా డిజిటల్ చెల్లింపుల్లోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. వచ్చే దీపావళి కల్లా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) సేవలను ప్రారంభించే పనిలో ఉంది. బిఎస్ఎన్ఎల్ పే పేరుతో దీన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ (భీమ్) యుపిఐ ఆధారంగా బిఎస్ఎన్ఎల్ పే సేవలను వినియోగించుకునేలా ఈ యాప్‌ను రూపొందిస్తోంది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఆర్థిక లావేదేవీలు, బిల్లుల చెల్లింపుల కోసం ఫోన్‌పే, గూగుల్ పే, పేటియం లాంటి ప్రయివేటు డిజిటల్ యాప్‌లకు ధీటుగా బిఎస్ఎన్ఎల్ పే సేవలను వినియోగంలోకి తేవాలని నిర్దేశించుకుంది. బిఎస్ఎన్ఎల్ సెల్ఫ్‌కేర్ యాప్‌లో భాగంగానే ఇది ఉంటుందని తెలుస్తోంది. భీమ్ యుపిఐ ద్వారా దీని సేవలను యూజర్లు వినియోగించుకోవడానికి వీలుంటుంది. ఇతర డిజిటల్ చెల్లింపుల యాప్‌ల మాదిరిగానే బిఎస్ఎన్ఎల్ పే పని చేయనుంది. అన్ని రకాల చెల్లింపులు చేయడానికి వీలుంటుంది. తమ వినియోగదారులకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందించడంతో పాటు, దేశంలో వేగంగా విస్తరిస్తున్న యుపిఐ చెల్లింపుల మార్కెట్‌లో తాము రాణించాలని బిఎస్ఎన్ఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ మొబైల్, ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బాండ్ సేవల బిల్లులను సులభంగా చెల్లింపులు చేసేలా ఇందులో అప్షన్స్‌ను ఇవ్వనుందని తెలుస్తోంది.

## మహిళలకు ఊహించని దెబ్బ.. రికార్డ్ స్థాయిలో పెరిగిన బంగారం ధర!

**న్యూఢిల్లీ**

దేశంలో బంగారం ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. మహిళలకు ఊహించని దెబ్బ కొట్టింది. తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా రికార్డు స్థాయిలో దూపుకుపోతోంది. తలం బంగారం ధర ఇప్పుడు లక్షా 5 వేల రూపాయల వరకు ఉంది. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గ చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నమాట. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు ఊగిసలాడుతున్నాయి. శుక్రవారంతో పోలిస్తే శనివారం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకింది. మరి దేశంలో తులం బంగారం ధర ఎంత పెరిగిందో తెలిస్తే మీరే షాకవుతారు. శనివారం మధ్యాహ్నం సమయానికి బంగారం ధరల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. తులం బంగారంపై ఏకంగా 1640 రూపాయలు పెరిగింది. దీని బట్టి చూస్తే ఇంకా ఎంత పెరుగుతుందో ఊహించవచ్చు. తగ్గిటప్పుడు తక్కువ నమోదు అవుతున్నప్పటికీ పెరిగేటప్పుడు మాత్రం రెట్టింపు స్థాయిలో పెరుగుతోంది. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర



రూ.1640 పెరిగి 1,04,950కు చేరుకుంది. అంటే దాదాపు రూ.లక్షా 5వేల వద్ద నమోదైనట్లే. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.1200 పెరిగి 96,200 రూపాయల వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా నేనెందుకు తగ్గాలి అన్నట్లు 1100 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై నగరాల్లో అయితే మరింత ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలో సిల్వర్ ధర 1,31,000 ఉంది.

ఇదిలా ఉంటే.. భారతదేశంలో బంగారం ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఆకాశాన్నంటిన బంగారం ధరలు.. సామాన్యుడు సైతం కొనలేని పరిస్థితి ఉంది. సామాన్యుడు కూతురు పెళ్లి కోసం తులం బంగారం కొనాలంటేనే లక్షా 5 వేల వరకు చెల్లించుకునే పరిస్థితి ఉంది. అలాంటిది సామాన్యుడు కొనాలంటేనే భయపడిపోతున్నాడు. ఇక ఇప్పుడు పండుగ సీజన్ కొనసాగుతోంది. రానున్న రోజుల్లో దసరా, దీపావళి పండలు ఉన్నాయి. ఇంకా మరింత పెరిగే అవకాశం కనిపిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆగస్టు నెలలో ధరలు తగ్గుతాయని చాలా మంది భావించినప్పటికీ అవేమి జరగలేదు.

**ధరలు పెరగడానికి కారణాలు ఏంటి?**

బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

## ఐపీవోకి నెఫ్రోప్లస్

**హైదరాబాద్,**

హైదరాబాద్ కేంద్రంగా డయాల్‌సిస్ క్లినికల్ నిర్వహణ సంస్థ నెఫ్రోప్లస్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి గత నెలలో స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరకాస్తు చేసుకోగా, ప్రస్తుతం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈక్విటీ షేర్లను జారీ చేయడంతోపాటు ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో షేర్లను విక్రయించడం ద్వారా గరిష్ఠంగా రూ.353.4 కోట్ల నిధులను సేకరించాలనుకుంటుంది. ఇలా సేకరించిన నిధులను దేశీయ, అంతర్జాతీయ వ్యాపార విస్తరణకోసం వినియోగించనున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 269 నగరాల్లో డయాల్‌సిస్ సెంటర్లను నెలకొల్పింది.




## సెప్టెంబర్‌లో 40 డిగ్రీల ఎండ.. ఆసియాకప్ షెడ్యూల్‌లో మార్పులు..!

**న్యూఢిల్లీ**

ఆసియా కప్ పోటీలకు తటస్థ వేదికగా ఎంపికైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ఎండలు మండిపోనున్నాయి. ఎడారి దేశంలో అయినందున సెప్టెంబర్‌లో అక్కడ పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఎండవేడికి ఆటగాళ్లు చెమటలు కక్కాల్సిందే. ఉక్కపోత.. వేడి గాలుల తీవ్రతతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మెగా టోర్నీలో ఆటగాళ్లకు ఇలాంటి కష్టాలు రాకూడదని నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 19 లీగ్ మ్యాచ్‌లతో పాటు ఫైనల్ ఫైట్ సమయంలోనూ మార్పులు చేశారు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా పదిహేడో సీజన్ ఆసియా కప్ షురూ కానుంది. అయితే.. ఈ నెల ప్రారంభం నుంచి అక్కడ పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని, సాయంత్రం 6 గంటల వరకూ ఎండ తీవ్రత కొనసాగనుందని స్థానిక వాతావరణ శాఖ చెబుతోంది. అంతటి ఎండలో మ్యాచ్‌లు అంటే ఆటగాళ్లు హడలెత్తిపోతారు. అందుకే.. బీసీసీఐతో పాటు శ్రీలంక, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ బోర్డులు మ్యాచ్‌ల సమయాన్ని మార్చాలని నిర్వాహకులను కోరాయి. ఆసియా దేశాల బోర్డుల అభ్యర్థనపై




సానుకూలంగా స్పందించిన యూఏఈ క్రికెట్.. డే-నైట్ మ్యాచ్‌ల షెడ్యూల్ మార్చింది.

ముందుగా ప్రకటించిన సమయానికి అరగంట ఆలస్యంగా మ్యాచ్‌లు జరపాలని నిర్ణయించింది. అంటే.. సాయంత్రం 6:30 గంటల నుంచి (భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలు)లకు డై-నైట్ మ్యాచ్‌లు మొదలవుతాయి. ఇదే విషయాన్ని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ అయిన సోనీ స్పోర్ట్స్‌కు తెలియజేశారు నిర్వాహకులు. అయితే.. ఒకేఒక మ్యాచ్ సమయం మాత్రం మారలేదు. సెప్టెంబర్ 15న ఆతిథ్య యూఏఈ, ఒమన్ జట్లు పగటిపూటనే అబుదాబీలోని జయెద్ క్రికెట్ స్టేడియంలో తలపడనున్నాయి.


**రెండు స్టేడియాల్లో..**

ఆసియాకప్‌లో రెండు గ్రూపుల్లోని ఎనిమిది జట్లు కలిపి లీగ్ దశ.. సూపర్ 4 స్టేజ్ వరకూ 19 మ్యాచ్‌లు ఆడుతాయి. సెప్టెంబర్ 9న అఫ్గనిస్థాన్, హాంకాంగ్ మధ్య ఆరంభ పోరు జరుగనుంది. మరుసటి రోజు భారత జట్టు, ఆతిథ్య యూఏఈని ఢీకొట్టనుంది. ఇప్పటివరకూ 8 పర్యాయాలు (ఏడుసార్లు వన్డే ఫార్మాట్, ఒకసారి టీ20 ఫార్మాట్) ఈ మెగా టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా. బ్యాటింగ్ యూనిట్ నిండా విధ్వంసక హిట్టర్లే ఉండడంతో మరోసారి టైటిల్‌తో మురిసిపోవాలనే పట్టుదలతో ఉంది సూర్యకుమార్ యాదవ్ బృందం. దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, అబుదాబీలోని షేక్ జయెద్ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్‌లు జరుగనున్నాయి.

## క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి.. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !

**న్యూఢిల్లీ**

బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో




ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీట్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్..

### హెడ్‌కోచ్‌గా వైదొలిగిన ద్రవిడ్..!




**న్యూఢిల్లీ**

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ముందు రాజస్థాన్ రాయల్స్ కు బిగ్ షాక్. సుదీర్ఘ కాలానికి హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ ద్రవిడ్ అనూహ్యంగా పదవి నుంచి వైదొలిగాడు. స్క్వాడ్‌లో మార్పులపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ ఈ వెటరన్ అకస్మాత్తుగా కోచింగ్ బాధ్యతలకు బైబై చెప్పేశాడు. దాంతో.. మరికొన్నాళ్లు తమ ఫ్రాంచైజీకి కోచ్‌గా ఉంటాడని భావించిన రాజస్థాన్‌కు ఇది ఊహించని షాక్. ఈ దిగ్గజ ప్లేయర్ రాజీనామా చేశాడనే విషయాన్ని రాజస్థాన్ యాజమాన్యం ధ్రువీకరించింది. 'కొన్నేళ్లుగా రాజస్థాన్ రాయల్స్ జర్సీలో ద్రవిడ్ ఆటగాడిగా, కెప్టెన్‌గా, కోచ్‌గా కీలకంగా వ్యవహరిస్తూ వచ్చాడు. నవతరం క్రికెటర్లపై అతడి నాయకత్వం ఎంతో ప్రభావం చూపించింది. స్క్వాడ్‌లో విలువలు పెంపొందించాడు. ఫ్రాంచైజీలో ఒక మంచి సంస్కృతికి శ్రీకారం చుట్టాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ నిర్మాణాత్మక కూర్పులో ద్రవిడ్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలనుకున్నాం. కానీ, అతడు మాత్రం సున్నితంగా తిరస్కరించాడు. రాజస్థాన్ ఆటగాళ్లు, లక్షలాది మంది అభిమానులు కోచ్‌గా ద్రవిడ్ విశేషమైన సేవలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు 'అని ఫ్రాంచైజీ ప్రకటనలో వెల్లడించింది. ద్రవిడ్ వైదొలగడంతో డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న కుమార సంగక్కర కు మళ్లీ కోచ్ పగ్గాలు అప్పగిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి.